# SSC PUBLIC EXAMINATIONS : JULY-2020
## TELUGU, PAPER-I
## First Language
## COMPOSITE COURSE]

**Time : 3 Hours 15 Minutes** **Max. Marks : 70**

**విద్యార్థులకు సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3.00 గం॥ల సమయం కేటాయించబడినది.
3. భాషాంశాలకు సంబంధించిన అతి లఘు సమాధాన ప్రశ్నలకు, బహుళైచ్ఛిక ప్రశ్నలకు, జవాబులను సొంతవాక్యములకు ప్రధాన సమాధాన పత్రం (Main answer sheet) లోనే వ్రాయాలి. జవాబులు ప్రశ్నపత్రంలో వ్రాసి, ప్రధాన సమాధాన ప్రశ్నపత్రంలో జతచేసి ఇవ్వకూడదు.
4. భాషాంశాలకు సంబంధించిన జవాబులను ఒకేచోట, వరుసక్రమంలో వ్రాయాలి.
5. సమాధానాలు స్పష్టంగాను, సరళ వ్యావహారిక భాషలోనూ ఉండేటట్లుగా వ్రాయాలి.

## I. భాషాంశాలు (పదజాలం-వ్యాకరణం) (12 మార్కులు)

**1. ఈ క్రింది అతి లఘు సమాధాన ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధంగా ఒక పదంలో జవాబులు వ్రాయండి.**

**8 × 1 = 8 మా.**

అ) పసిడి విలువ గల లోహము – గీత గీసిన పదానికి అర్థం రాయండి.

ఆ) అజ్ఞానము అనెడి అంధకారమును తొలగించువాడు – అనే – వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.

ఇ) గగనంలో కౌముది విస్తరించింది – గీత గీసిన పదానికి పర్యాయపదాలు రెండు రాయండి.

ఈ) కాలం సమీపించింది – గీత గీసిన పదానికి రెండు నానార్థపదాలు రాయండి.

ఉ) మానవులు ధర్మము చేయాలి – గీత గీసిన పదానికి వికృతిపదం రాయండి.

ఊ) భక్తులు విజయవాడ వచ్చారు. పవిత్ర కృష్ణానదిలో స్నానం చేశారు. కాలినడక ద్వారా ఆలయం చేరుకున్నారు. భక్తులు సర్వదర్శనం వరుసలో నిలుచున్నారు. భక్తిభావంతో జగన్మాత అయిన దుర్గమ్మను దర్శించారు. ప్రసాదాలు తీసుకొని క్రిందికి వచ్చారు. జగజ్జనని దర్శనం సర్వపాపహరణం – ఈ వాక్యాలలోకి అనునాశిక సంధి పదాన్ని గుర్తించి వ్రాయండి.

ఋ) ప్రతిదినం వ్యాయామం చేయాలి – గీత గీసిన పదానికి సమాసం పేరును వ్రాయండి.

ౠ) దొంగతనం చేసే శిక్షపడుతుంది – ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము ?

**2. క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి, సరియైన సమాధానమును సూచించే పదాన్ని వ్రాయండి.** **2 X 1 = 2**

అ) గోదారి నది పక్కన గట్టు

గట్టు మీద చెట్టు

చెట్టు కొమ్మన పిట్ట

పిట్ట మనసులో ఏముంది ? - (ఇందులోని అలంకారం గుర్తించి వ్రాయండి.)

A) వృత్త్యనుప్రాసాలంకారం

B) ముక్తపదగ్రస్తాలంకారం

C) యమకాలంకారం

ఆ) నిశ్చింత - ఇది ఏ గణమో గుర్తించి వ్రాయండి.

A) 'భ' గణం B) 'య' గణం C) 'త' గణం

**3. క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన వాక్యాలను రాయండి.** **2 X 1 = 2**

అ) అగ్రతాంబూలం

ఆ) కనువిప్పు

## II. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)

**4. క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** **1 X 5 = 5**

*శివరాజంతట మేల్ముసుంగుఁ దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో*
*నవసౌదామినిఁ బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ*
*రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం*
*దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ !"*

**(లేదా)**

*పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ*
*దిట్టక దీనదేహులను దేటగ లాలనఁజేసి, యన్నమున్*
*బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్*
*గుట్టుగ లక్ష్మిఁబొందుఁ; దరిగొండనృసింహ! దయాపయోనిధీ!*

**5. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్య రూపంలో జవాబులు రాయండి.** **5 X 1 = 5**

ఆ కొన్న కూడె యమృతము
తాకొంచక నిచ్చువాడె దాత ధరిత్రిన్,
సో కోర్చువాడె మనుజుడు
తేకువ గలవాడె వంశతిలకుడు సుమతీ !

ప్రశ్నలు :

అ) అన్నము ఎప్పుడు రుచిగా ఉంటుంది ?

ఆ) నిజమైన దాత ఎవడు ?

ఇ) ఎవడు వంశానికి వన్నె తెస్తాడు ?

ఈ) నిజమైన మనిషి అని ఎప్పుడు అంటారు ?

ఉ) ఈ పద్యానికి మకుటం ఏది ?

**6. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో జవాబులు వ్రాయండి. 5 X 1 = 5**

ప్రతి మనిషి స్వేచ్ఛ కోరుకుంటాడు. అది పుట్టుకతో వచ్చే సహజగుణం. చైతన్యం మౌళిక స్వభావమే స్వేచ్ఛ. అందులోంచే జ్ఞానం పురివిప్పుకొంటుంది. అందువల్లే సత్యం, జ్ఞానం, అనంతం అయిన చైతన్యం విశ్వమంతటా వ్యాపించి ఉంది. చైతన్యం, స్వేచ్ఛలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసు వంటివి. వాటిలో ఏ ఒక్కటీ లేకపోయినా నాణెం చెల్లదు. అట్లే స్వేచ్ఛ, చైతన్యాల్లో ఏది తగ్గినా చేపట్టిన పని అసంపూర్ణమై వృథా అవుతుంది. వయసుతో పాటు వచ్చే జ్ఞానం వల్ల మనిషి మరింత ముందుకుపోతూ ఉంటాడు.

ప్రశ్న అనేది చక్కని పంట అందించే విత్తనం వంటిది. ఒక్క బీజం ఎన్నో ఫలాలను ఇచ్చి అనేకుల ఆకలి తీర్చినట్లే ఒకే ఒక్క ప్రశ్న అపారమైన జ్ఞానతృష్ణకు అంకురారోపణ చేస్తుంది. తత్ఫలితంగా ఎన్నెన్నో నూతనావిష్కరణలు పురుడు పోసుకుంటాయి. ప్రాకృతిక ధర్మానుసారంగా లభించే స్వేచ్ఛలోంచి సాధికారిక జీవనం మొదలవుతుంది. అది బాధ్యతా యుతంగా ఉంటుంది. స్వేచ్ఛ అంటే విచ్చలవిడితనం కాదు. స్వేచ్ఛకు, ఇచ్ఛకు మధ్య భేదం ఉంది. ఇచ్ఛ పరిమితమైంది. స్వేచ్ఛ ఆకాశమంత విశాలమైంది. ప్రకృతి మనకు ఎన్నో పాఠాలు నేర్పుతుంది. పంచభూతాల్లో ఒకటైన నీరు ప్రాథమికంగా ద్రవరూపమై ఉంటుంది. కొన్ని ప్రతికూల పరిస్థితుల వల్ల అది మంచుగడ్డగా మారుతుంది. హిమాలయ శిఖరాగ్రభాగం పైన ఉండే మంచుగడ్డలు జీవుల దాహార్తిని తీర్చలేవు. అందువల్లనే హిమాలయం ఘనస్థితి నుండి ద్రవంలోకి మారడానికి ఆరాటపడుతుంది. మానవుడు నిజమైన ఆనందాన్ని పొందడానికి ఏకైకమార్గం ఆధ్యాత్మికతను సమీపించడమే.

ప్రశ్నలు :

అ) మనిషి నిజమైన ఆనందం పొందడానికి ఏ మార్గాన్ని ఆశ్రయించాలి ?

ఆ) సాధికారిక జీవనం ఎందులోనుంచి మొదలవుతుంది ?

ఇ) నీరు ప్రతికూల పరిస్థితుల వల్ల ఎలా మారుతుంది ?

ఈ) చేపట్టిన పని పరిపూర్ణంగా సిద్ధించాలంటే ఏవి తగ్గకుండా చూచుకోవాలి ?

ఉ) ప్రశ్న అనేది ఎటువంటిది ?

**7. ఈ క్రింది రామాయణంలోని వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండలకు సంబంధించినవో గుర్తించి, ఆయా కాండల పేర్లను రాయండి.** **5 X 1 = 5**

అ) హనుమంతుడు నూరుయోజనాలు ప్రయాణించి లంకకు చేరినా అణుమాత్రమైనా అలసిపోలేదు.

ఆ) దక్షిణ దిక్కుకు అంగదుని నాయకత్వంలో హనుమ జాంబవంతులను సుగ్రీవుడు పంపించాడు.

ఇ) రావణ కుమారుడైన అతికాయుడు లక్ష్మణుని బ్రహ్మాస్త్రమునకు బలైనాడు.

ఈ) శ్రీరాముని అనుమతితో శబరి తన దేహాన్ని అగ్నికి ఆహుతి చేసుకొని, అగ్నికాంతితో ఊర్ధ్వ లోకాలకు వెళ్ళింది.

ఉ) మునీశ్వరుల ఆశీస్సులు తీసుకొని సీతారామ లక్ష్మణులు దండకారణ్యంలోకి ప్రవేశించారు.

## III. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(38 మార్కులు)**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు రాయండి.** **9 X 2 = 18**

8. శివాజీ మహోన్నత వ్యక్తిత్వాన్ని చక్కగా ఆవిష్కరించిన 'మాతృభావన' పాఠ్యభాగ రచయితను గురించి వ్రాయండి.

9. 'మాణిక్యవీణ' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.

10. పల్లెల అందాలను, పల్లె ప్రజల జీవన చిత్రాన్ని చక్కగా వివరించిన బోయి భీమన్న గారిని గురించి వ్రాయండి.

11. ప్రస్తావన, మున్నుడి, ఆముఖం మొదలైన మారుపేర్లతో పిలువబడుతున్న 'మా ప్రయత్నం' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.

12. కాలం ఎంతో విలువైంది – ఎందుకు ? వివరించండి.

13. మానవులను పావురాలకు మిత్రులూ, సహచరులని రచయిత ఎందుకు అన్నాడు ?

14. తన చెప్పుడు మాటలతో కైక మంచి మనసును మార్చి, రాముని వనవాసానికి, దశరథుని అకాలమరణానికి పరోక్ష కారణమైన వ్యక్తి పాత్ర స్వభావాన్ని వ్రాయండి.

15. "గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిది ఏమిటి ? శిష్యుడు పొందలేనిది ఏమిటి ?" – ఈ వాక్యాల నుండి మీరేమి గ్రహించారు?

16. రావణాసురుని నుండి సీతను రక్షించడానికి జటాయువు చేసిన ప్రయత్నాన్ని సంక్షిప్తంగా వివరించండి.

**ఆ) ఈ క్రింది ప్రశ్నలకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి.**

**4 X 5 = 20**

17. చంద్రోదయాన్ని, వెన్నెల విస్తరించిన తీరును, వెన్నెల అందచందాలను ఎట్టిన వర్ణించిన తీరును 'వెన్నెల' పాఠం ఆధారంగా వివరించండి.

**(లేదా)**

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా ! దీనిని మీరెలా సమర్థిస్తారు ?

18. 'గోరంతదీపాలు' పాఠ్యభాగం ద్వారా వృద్ధుని పాత్ర స్వభావాన్ని, అతని గొప్పదనాన్ని వివరించండి.

**(లేదా)**

అమరావతీ నగరం సాంస్కృతిక వైభవాన్ని సొంతమాటల్లో వ్రాయండి.

19. మారీచుని సహాయంతో రావణుడు సీతను అపహరించిన తీరును వ్రాయండి.

**(లేదా)**

శ్రీమద్రామాయణంలో చిత్రింపబడిన అన్నదమ్ముల అనుబంధాన్ని విశ్లేషించి వ్రాయండి.

20. పల్లె ప్రజల జీవన విధానాన్ని, అక్కడి అందచందాలను వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయండి.

**(లేదా)**

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణ ఆవశ్యకతను తెలియజేసే విధంగా స్ఫూర్తిదాయకములైన పది నినాదాలు రాయండి.